**ఆరోగ్యంగా వున్నప్పుడు జీవితంమీదా భార్యా బిడ్డలమీదా కనపడని అభిమానం జబ్బులో వున్నప్పుడు వస్తుందేమో ?**

ఆడవాళ్ళ పత్రికలలో వంటల శీర్షికలలో పడే రంగుల ఫొటోల్లా, భోజనాల టేబిల్‌ని అలంకరించడం దమయంతికి సరదా. మరొకప్పుడైతే ఆ టేబిల్ చూడగానే దానిమీద దండయాత్ర చేయాలనిపించేది. ఇప్పుడెందుకో కడుపులో తిప్పి వికారం పెట్టింది.

"షేవ్ చేసుకుని వారం అయింది. ఏం చేసి పెట్టినా తినవు పోనీ అమ్మడో, బాబిగాడో అయితే నాలుగుతన్ని డాక్టర్ దగ్గరికి లాక్కుపోదును-అయిదడుగుల పదంగుళాల వాణ్ణి నిన్నెలా లాక్కుపోను. నీ వరస నాకేం నచ్చలేదు. ఇప్పుడు నీకొచ్చిన కష్టం యేమిటీ" దమయంతిని చూస్తే జాలేసింది చలపతికి.

"ఇప్పుడు రెండు అయింది - నాకు ఆకలి మండిపోతోంది."

"సారీ దమయంతీ- పద- తిందాం."

"నాకు తెలీకుండా నీకు మానసికమైన బాధలుంటాయని నాకు నమ్మకం లేదు. ఇద్దరు పిల్లల తండ్రివి- ఇంకా ముప్పైలో వున్నవాడివి- ఆరోగ్యం పాడుచేసుకునేటంత తెలివితక్కువ వాడివనుకోలేను."


అంతులేని ప్రేమ. ఇంకెంతో జాలి. పాపం పిచ్చి దమయంతి!

"ఇవ్వాళ రాఘవయ్య బాబాయితో మాటాడి వచ్చేను—సాయంత్రం నాలుగుకి ఠంచనుగా నువ్వు అక్కడుండాలి. చాలా సీరియస్‌గా చెబుతున్నాను--బాబాయి ఎపాయింట్‌మెంట్ ఇవ్వడం ఎంత కష్టమో నీకు తెలుసు. అలాంటి డాక్టర్ని చేతిలో వుంచుకుని." మాటాడుతూ, గరిటెనిండా పప్పు వడ్డించింది అమ్మ గుర్తు వచ్చింది చలపతికి. చిన్నప్పటి నుంచీ ఇంతే. తనకున్న జబ్బు అంతా బద్ధకం. ఒకటే బద్ధకం.

"నువ్వేం తినడం లేదు. ఇంకొంచెం కూర వేసుకో." అని ఆమె కంచంలో వడ్డించబోయాడు

"సంతోషించాంలే నా సంగతి నేను చూసుకోగలను." అన్నట్లు ఒక చూపు విసిరింది.

ఆ చూపుకి నవ్వొచ్చింది. నవ్వబోతే దగ్గు వచ్చింది. దగ్గు ఎంతసేపటికీ ఆగింది కాదు. దమయంతి లేచి బాత్‌రూమ్‌లోకి పరుగెత్తింది. మొదటినుంచీ అంతే. ఆమె భోజనం చేసేటప్పుడు ఎవరైనా దగ్గినా, చీదినా, అలాంటి ధ్వనులు వినపడ్డా వాంతి చేసుకునేది. అంత సెన్సిటివ్- చలపతికి దగ్గుతగ్గటానికి అరగంట పట్టింది. ఇద్దరూ భోజనం పూర్తి చెయ్యలేదు. దమయంతి అతనికి హార్లిక్స్ యిచ్చింది. అలాంటివంటే అతనికి అసలు గిట్టవు- అయినా దమయంతి కోసం త్రాగేసేడు.




దమయంతి కోసం సాయంత్రం తప్ప కుండా రాఘవయ్యగార్ని చూడాలి. అసలు ఆయనంటే చలపతికి చాలా కోపం. ఎవర్నీ లక్ష్యపెట్టడు. ఎంత గొప్ప వాడైనా దుమ్ము దులిపేసాడు. మహా గర్విష్ఠి. స్వయంగా దమయంతి పినతండ్రి కాబట్టి ఎదురు పడితే ఓ నమస్కారం పడేసాడు. గానీ, కూతురుకి మాత్రం బాబాయంటే అంతులేని గౌరవం. పిల్లలు తుమ్మినా, దానికి కారణం బాబాయి చెప్పాల్సిందే.

దమయంతి వచ్చి ప్రక్కనెకూర్చుంది.

"సాయంత్రం నాలుగింటికి. వెడతావు కదా! నేను వస్తే మీ ఆయనకి కాపలానా? అని బాబాయి కోప్పడతాడు అందుకని." అని గారం చేసింది.

వెడతానని వాగ్దానం చేసేడు.

మూడున్నరకి కాఫీ కప్పుతో ప్రత్యక్షం అయింది. తనకి బాగుండేలా పాలు తక్కువ, పైన నురుగు. సమంగా వేడి.

"నా మనసులోని మనసా! ఏమిటి నీ రభసా!" అని, కూనిరాగం తీస్తూ చిరునవ్వులు చిందించేడు.

"షేవ్ చేసుకుని వెళ్ళకపోతే బాబాయి గెంటేస్తాడు." అని పరికరాలన్నీ తెచ్చిపెట్టింది. ఇస్త్రీ బట్టలు అందించింది. స్వయంగా రిక్షా పిలిచింది. అతనితో 'రాఘవయ్యగారి ఆస్పత్రికి' అని తనే మాట్లాడింది. పర్సులో డబ్బులు పెట్టింది.

ఇన్ని చేసేక, పక్కింటిలోనుంచి "ఆయనొస్తున్నారు. జాగ్రతగా చూడు" అని బాబాయికి ఫోన్ చెయ్యకుండా వుంటుందా! వుంటే అది దమయంతే కాదు.

# జబ్బు

పి. సత్యవతి



జనాన్ని వెర్రి వెంగళప్పల్ని చేసేసి- ఎకరం స్థలంలో ఏకంగా పెద్ద భవనం కట్టించేసేడు మహానుభావుడు. గవర్న- మెంటువారి పెద్దాసు పత్రంత వుంది.

వి.ఐ.పి. లా సరాసరి డాక్టర్‌గారిగది లోకిదూసుకునివెళ్ళిపోయాడు చలపతి కూర్చు జనాన్ని ఆశ్చర్యంలో ముంచి. డాక్టర్‌గారు నవ్వుతూ "రావోయ్. చాలా రోజులకి కనబడ్డావ్! బాగున్నావా?" అన్నాడు.

చాలా రోజులకి రాక రోజూ రమ్మంటాడుగావును. బాగుండే ఇక్కడికి రావడం ఎందుకు! చచ్చు ప[illegible]లు!

"అమ్మమ్మ ఫోన్‌లో మాట్లాడిందిలే. ఇలారా ఈ కుర్చీలో కూర్చో - షర్టు విప్పాలి."

'తప్పుతుందా తండ్రీ! దమయంతి పినతండ్రి వైపోయేవు. నాకసలు యిలా డాక్టరికి చూపించుకోడం పరమ అసహ్యం.'

షర్టు విప్పేడు.

వీపుమీదా. ఛాతీమీదా స్టెతస్కోపు. కళ్ళు. నాలుక శ్రద్ధగా చూస్తున్నాడు పాపం. ఎంతైనా అల్లుడుకదా!

"రోజూ మందు పుచ్చుకుంటావా!" ఇకిలిస్తాడు చలపతి.

"ఎబ్బె లేదండీ! అకేషనల్‌గా! ఎప్పుడైనా ఆఫీసులో పార్టీలైతే అంతే"

'ఆఫీసులో రోజూ పార్టీ లవుతాయి కాబోలు' వెధవ వ్యంగ్యం.

"ఎన్ని ప్యాకెట్లు కాలుస్తావు?"

"లేదండి-" నసిగేడు. అందుకే రాకూడదు- అతనికి దమయంతిమీద కోపం వచ్చింది.

"ముందు ఎక్స్‌రే పిక్చర్ తీయించి పట్రా- బ్లడ్- యూరిన్ అన్నీ పరీక్ష చేయించుకో- రేపు సాయంత్రం ఇదే సమయానికి రావాలి."

రాఘవయ్యగారి కళ్ళలో ఇందాకటి ఎగతాళి లేదు- చాలా సీరియస్‌గా అయిపోయేడు.

చలపతికి వొళ్ళు జలదరించింది. అతనికి చిన్నప్పటినుంచీ జబ్బులు ఏవి వచ్చినా నిర్లక్ష్యం చేయడం అలవాటే. ఇప్పుడిలాంటి పరిస్థితి వస్తుందని అతనెప్పుడూ అనుకోలేదు. ఉలిక్కిపడ్డాడు.

డాక్టర్ బజ్జర్ నొక్కాడు.

"ఇతను మా అల్లుడు. తెలుసుగా. బ్లడ్ టెస్ట్, యూరిన్ టెస్ట్, ఛెస్ట్ ఎక్స్‌రే. అన్నీ పూర్తికావాలి రేపటికలా. రిపోర్టులు రెడీ చేసివుంచండి"

కాంపౌండర్ ఇన్ ఛీఫ్ కాబోలు. "రండిసార్" అని అతిమర్యాదలు వలకబోస్తూ తీసుక వెళ్ళేడు. ఉరికంబానికి లాక్కు వెడుతున్నట్లు.

అసలు దీని కంతకీ కారణం తనే. నెల రోజుల క్రింద ఆఫీసు పనిమీద బెంగుళూరు వెళ్ళేడు. అక్కడ జ్వరం వచ్చింది. అప్పుడు కొలీగ్స్‌తో పాటు స్విమ్మింగ్ పూల్‌లో దిగేడు. ఇంటికి రాగానే జలుబు చేసింది. జలుబుకదా! ఆఫ్టరాల్! అనుకున్నాడు. అది నిలవ వుండిపోయింది. దానితోపాటు భోజనం సహించకపోవడం వగైరాలన్నీ చాలా వచ్చేయి. ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది.



మానవుడికి తెలిసిన అన్ని రోగాల్లోనూ చికిత్సకు లొంగనిది అహంభావం.

—హెన్రీ వార్డ్ బీచర్

*   *   *

చీకటిని చూసి భయపడిన పిల్లవాడ్ని సులభంగా క్షమించవచ్చు. అసలు బాధంతా వెలుగును చూసి భయపడే మనుషులతోనే.

—ప్లేటో

*   *   *

సహాయపడగలిగిన హృదయమున్నవాడికి విమర్శించే హక్కు ఎప్పుడూ వుంటుంది.

—అబ్రహాం లింకన్

*   *   *

నువ్వు కోపంతో వున్న ప్రతి నిమిషంలోనూ అరవై సెకండ్ల ఆనందాన్ని కోల్పోతున్నావన్నమాట.

—ఇర్వింగ్ హాఫ్‌మన్

*   *   *

తనమీద తనకే జాలి కలిగినవాడికి వేరే శత్రువులంటూ వుండనక్కరలేదు. అలాంటి వారు యీ ప్రపంచంలో పనికొచ్చే పని ఏదీ చేయలేరు.

—హెలెన్ కెల్లర్

*   *   *

బాధపడనివాడికి జాలిపడడం తెలియదు

—ఆఫ్రికన్ సూక్తి

*   *   *

మన జీవితంలోని మొదటి నలభై సంవత్సరాల కాలం మూలగ్రంథం లాంటిది. ఆ తరువాత ముప్ఫయి సంవత్సరాల కాలమూ మూల గ్రంథంపై వ్యాఖ్యాన గ్రంథం లాంటిది.

—ఆర్థర్ షోపన్‌హార్

*   *   *

పదేపదే చెబితే దేనిలోనైనా పస వుండదు. వినేవారికి అసంతృప్తి కలిగిస్తుంది కూడా.

—బొయిలో

సేకరణ

ఐ. మహాలక్ష్మి, కొరిశపాడు

దమయంతి మొతుకుంటూనే వుంది.

"ఇంక వెళ్ళిరండి సార్" అని సలాం పెట్టేడు కాంపౌండర్ యిన్ ఛీఫ్.

చలపతికి వొళ్ళంతా చెమట పట్టింది. కాళ్ళల్లో బలం లేదు. కళ్ళు చీకట్లు కమ్ముతున్నాయి. ప్రాణం యెవరో గాలంవేసి లాక్కుపోతున్నట్లు, శరీరంమాత్రం రోడ్డుమీద బోర్లా పడడానికి సిద్ధం అయినట్టూ [illegible]సించింది. అడుగు పడ్డంలేదు. అసలు [illegible] కనపడ్డంలేదు.

ఇంటికి వచ్చిపడ్డాక దమయంతి ఆదుర్దాగా ఎదురు వచ్చి అన్నీ అడుగుతుందనుకున్నాడు కానీ. ఏమీ అడగలేదు. చాలా మంచి అమ్మాయిలాగ మళ్ళీ చిన్న కప్పుతో- కాఫీ యిచ్చింది. పిలలిద్దరూ ఆడుకోడానికి పోయినట్లున్నారు. పిచ్చిసన్నాసులు- స్కూల్‌నుంచి రాగానే ఏదైనా పెడితే చాలు- సంతోషిస్తారు- అందరు పిల్లల్లా కాదు. దమయంతి వాళ్ళని ఎలా పెంచింది! ఒక్క దెబ్బ వెయ్యకుండా- అరవకుండా, తిట్టకుండా-బంగారు తల్లిలా పెంచింది. దమయంతీ నువ్వు నిజంగా గొప్పదానివి! అలాంటి నీకు చాలా అన్యాయం చేసేను అనుకున్నాడు చలపతి.

దమయంతి తల్చుకుంటే ఓ పెద్ద గవర్నమెంటు ఆఫీసర్ని పెళ్ళాడేసి- అతను తెచ్చే జీతంతో పైన వచ్చే జీతంతో సకల భోగాలు అనుభవిస్తూ వుండేది. అవన్నీ కాలితో తన్నేసి- అప్పట్లో గుమాస్తాగావుంటున్న చలపతితో వచ్చింది! వచ్చిందంటే ఎంత గొప్పది కాకపోతేవస్తుంది! ఆ గుమాసా ఉద్యోగం మానేసి ఇంట్లో వుంటే- టీచర్‌గా చేరి తనని రెండేళ్ళు యూనివర్సిటీలో చదివించింది! ఆ పైన తనకి మంచి వుద్యోగం రాగానే ఎంత సంతోషించింది! యూ ఆర్ ది రియల్ వుమన్! దమయంతీ దిగ్రేట్-అప్పటికీ, ఇప్పటికీ అదే సహనం- అదే చిరునవ్వు - అదే వేషధారణ - అదే సింప్లిసిటీ - దేవుడు ఇలాంటి భార్యని ఇచ్చి "హాయిగా బ్రతకరా పిచ్చిసన్నాసీ" అంటే వొళ్ళు పాడుచేసుకుని వాళ్ళకి అన్యాయం చేస్తున్నాడు!!

అవునూ- ఆ రాఘవయ్య మామగానీ తనకి టి. బి. వుందని చెప్పాడే అనుకుందాం! అప్పుడెలాగ! దమయంతికి టి. బి. అంటే చచ్చే భయం— అదివరకు తాము వుంటూన్న ఇంటాయనకి టి. బి. వుందని అనుమానం వస్తేనే- "అమ్మో- అది అంటురోగం-" అని భయపడి ఇల్లు మారేసింది. "అలాంటి వాళ్ళని శానిటోరియంకి పంపాలి- ఇంట్లో వుంచు

# యజ్ఞజ్వాలలోకి ఓ అగ్నిరేఖ

రాత్రి.... టాంక్‌బండ్ అంచున అరిచే
అలలలో ఎన్ని తపించే ఆత్మల
గుసగుసల రోదనలో
మెర్క్యురీలైట్ల కాంతిలో తడుసూ
పోతున్న నా పాదాలు
కాగితంపై చరిత్రను రాస్తూపోతున్న
పాళీలా
ఓ కొత్త ఉదయం దిక్కు
ప్రయాణిసున్నాయి-
లారీ టైర్లక్రింద అందంగా అణచబడ్డ
తడిమట్టిలా
ఎందరి జీవితాలో
బోలు నగిషీల ముఖాల్లో ఏడుస్తున్నాయి
చినుకులు ఓ క్రమంగా కురుసాయా....?
అనుభూతులూ అంతే గుండుసూదుల్లా
గుండెలపై వర్షించి
నదిలా ఓ ఉధృతతో బ్రతుకునిండా
వ్యాపిస్తాయి
కావ్యాలు అలల్లా. పుట్టి 'గీత'లను
హృదయంలోకి సంధిస్తూంటాయి
రాత్రంతా మననంలో మరిగిపోయిన మనసు
ఆవులించగానే
ఎక్కుపెట్టిన బాణం దిగి చిమ్ముకొచ్చిన
రక్తపు బొట్టులా
ఓ అఖండ సూర్యోదయం... ఎర్రగా
ఆకాశంనిండా
ఇప్పుడు కాంతిలో తడుసూ
దూసుకు పోతున్నాను
యజ్ఞజ్వాలలోకి ఓ అగ్నిరేఖగా.

—రామా చంద్రమౌళి

కుంటే అందరికీ రాదూ!" అని ఉపన్యాసం యిచ్చింది. అప్పుడు రోజూ ఇంటో కడవల్తో ఫినాయిలు, డెట్టాలు- ఆ వాసనలు తన కసలు పడవు. దమయంతి హడావుడికి బెదిరిపోయి ఇల్లు మార్చేసేడు.

ఆరోగ్యం విషయంలో దమయంతి చాలా కఠినంగా వుంటుంది- శుభ్రం విషయంలోనూ అంతే! డాక్టర్ల కుటుంబంలో నుంచి వచ్చింది. డాకర్ కావాలనుకుంది. వాళ్ళ నాన్న కనీసం డాక్టర్ అల్లుణ్ణి అయినా తెద్దామనుకుంటే ఈ పిచ్చి చలపతితో వచ్చేసింది. అయినా ఆ వాసనలు ఇంకా పోలేదు- కడిగినవే కడుగుతూ,

తుడిచినవే తుడుస్తూ, ఎప్పుడూ డెట్టాల్ వాసనతో ఇల్లు హాస్పిటల్ అనిపించేలా చేస్తూ వుంటుంది. టి. బి. వచ్చిందని తెలిస్తే- దమయంతి వెంటనే మొగుణ్ణి శానిటోరియంకి తరిమేస్తుంది— అది ఖాయం- తనని చూడ్డానికైనా వస్తుందో, రాదో— ఒకవేళ ఇంటో వుంచితే తన గది వేరుచేస్తుంది—గ్లాసులు, పళ్ళేలు అన్నీ విడిగా పెడుతుంది. పిల్లల్ని దగ్గరకి రానీదు- ఆ బాధ తను భరించలేడు- అసలు తనకి మందులు వేసుకోడమే ఇష్టం వుండదు, ఇంజక్షన్లంటే భయం- రాఘవయ్య బాబాయిని పిలిచి తనకి రోజూ ఇంజక్షన్లు చేయిస్తుంది! వీటన్నింటికీ చాలా ఖర్చయిపోతుంది- పాపం పిల్లల కోసం తనేం దాచేడు! పసి వెధవలు! ఇంకా హైస్కూలన్నా చూడని వాళ్ళు! పిలల కోసం ఉద్యోగం మానేసింది దమయంతి! అంత కష్టపడి సంసారాన్ని ఓ దారికి తెచ్చిన దమయంతికి తనేం మిగిల్చేడు! ఎంత అసమర్థుడై పోయేడు!

"లైటు వేసుకోలేదేం!" గదంతా వెలుతురు. ఆవిడ ఒక్క వేలి స్పర్శతో జగమంతా వెలుగు! వచ్చి ప్రక్కన కూర్చుంది.

"పరీక్షలన్నీ చేయించుకున్నారూ!"

అసలు సంగతి తెలిస్తే ఇలా కూర్చుంటుందా!

స్నానం చేసిందిలా వుంది. చందనం సబ్బు వాసనతో ఘుమఘుమ లాడుతోంది. దమయంతికి సబ్బులంటే తగని ప్రేమ— రెండురోజులకో సబ్బు అయిపోతుంది ఆవిడకి. తెల్లని ఇస్త్రీ చీరె కట్టింది. సెనగగింజ అంత బొట్టు పెట్టింది. తరువాతెలా వుంటుంది! బొట్టులేని దమయంతి ముఖాన్ని ఊహించబోయేడు. చెమట పోసింది. దమయంతి ఫ్యాన్ వేసింది.

"మళ్ళీ ఎప్పుడు రమ్మన్నాడు బాబాయి?"

"నాకు టి.బి. వచ్చిందనుకో! అప్పుడేం చేస్తావు?" సీరియస్‌గా అడిగేడు.

దమయంతి నవ్వింది-

"ఈ రోజుల్లో టి. బి కి భయపడే దెవరోయ్! నిక్షేపంలా తగ్గిపోతుంది! దానికితగ్గ మందు వాడాలి అంతే! బాబాయి ఎక్స్‌రే తీయించమన్నాడా?"

చలపతి సిగ్గుపడిపోయేడు - శరీరంలో జబ్బేంలేకపోతే ఇంత నీరసంగా ఎందుకయిపోయేడు తను? టి బి కాకపోతే, బ్లడ్ కాన్సర్‌గాని వుందేమో! ఇంకే [illegible] వుందేమో! ఏమీ లేకపోతే రాఘ

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
ప్రజ్ఞావిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్టు



వివాహము వాయిదా వేయనవసరంలేదు. హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700. 1010.

SUVARNA

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె మండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి

Address
Jeevan Kalyan (B.D-8)
(P. O) Katri sarai (Gaya)

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్

మనసును మైమరిపించే రంగులలో మీరు మెచ్చే షూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, డ్రస్ మెటీరియల్స్, ఫర్నిషింగ్ క్లాత్, టర్కీ టవల్స్ మరియు బెడ్‌షీట్స్ లభించును.

అప్రూవ్డ్ రిటైలర్స్

అన్నవరపు బ్రదర్స్, బోస్ రోడ్, తెనాలి.

శ్రీనివాస్ మెమోరియల్ వ్యవసాయ శిక్షణా కేంద్రము
(Regd By Govt of A. P.)
Flat No-9, M.I.G.H., Vidyanagar Main Road,
Near S. V. E. S. College, HYDERABAD-500 044.

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ వారిచే రికగ్నయిజ్ చేయబడిన Agriculture Lower grade మరియు Higher grade పరీక్షలకు విద్యార్థి-విద్యార్థినులు పై శిక్షణా కేంద్రములో 6 మాసములు పోస్టలు ద్వారాగాని, రెగ్యులర్‌గా గాని తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో శిక్షణ పొందవచ్చును.

7 వ తరగతి Pass లేదా S.S.C/Inter/Degree Pass or Fail అయినవారు Lower grade కు, Lower Pass అయినవారు Higher grade కు అర్హులు. రెగ్యులర్‌గా మూడు బ్యాచిలు కలవు. Postal విద్యార్థులకు Books మరియు Notes పంపబడును.

రెగ్యులర్ విద్యార్థులకు EWC వారికి Rs 100/- B.C వారికి Rs. 125/- S.C. & S.T. వారికి Rs.150/- Stipend ఇవ్వబడును. పరీక్షలు Technical Board వారిచే ఆంధ్రప్రదేశ్ 40 సెంటర్లలో పరీక్షలు నిర్వహించబడును.

పరీక్ష పాస్ అయిన పిదప Fieldman, Field Asst, Agrl. Asst లుగ Rs 450/-లు వేతనముగల ఉద్యోగములను పొందవచ్చును. దరఖాస్తు మరియు ఇతర వివరములు 10 రోజుల లోపుగా Rs. 3/-లు స్వయముగా లేదా మనియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును.

ఆఫీస్ వేళలు : 10 A. M. to 5 P. M.

ప్రిన్సిపాల్

Vamsee Ads

# కాంతి హస్తం

నీగ్రో కవిత (ఎల్. ఎస్. సెంఘర్)

ఒక కాంతిహస్తం నా చీకటి కనురెప్పలను
ఒద్దికగా ముద్దులాడింది.
నీ చిరునవ్వు కాంగోపై అలముకున్న
చల్లని బూడిద రంగు పొగమంచుల మీదుగా
ఉదయిస్తున్న సూర్యునిలా వుంది.

నా చేతుల శాఖలలో
రసవంతమైన శ్వేతగీతానికి
ఒకప్పుడు నా రక్తం తాళం వేస్తున్నపుడు
వైతాళిక విహంగాల కౌమార గీతాన్ని
నా హృదయం ప్రతిధ్వనించింది.

చూడు.
పొదరింటి పువ్వును.
నా శిరోజాల తారకను-
బలశాలియైన అలకాపరి తలకు చుట్టుకున్న పాగాను.

ఫిమ్లా జలపాత సమీపాన
నీ కనురెప్పల నీడల్లో రోజల్లా కూర్చుని
మురళిని చేతపట్టి
మందల ధీరగమనాన్ని స్వరాలలో నింపుతూ
పొందికైన అంబారావాల్ని అక్షరాల పోషిస్తాను.
'ఎందుకంటే'
ఈ ఉదయం ఒక కాంతిహస్తం
నా చీకటి కనురెప్పలను ఒద్దికగా ముద్దులాడింది.

ఈ రోజంతా
వైతాళిక విహంగాల కౌమారగీతాన్ని
నా హృదయం ప్రతిధ్వనించింది.

అనువాదం
'శశి'

వయ్యగారు అంత గట్టిగా ఎందుకు కోప్పడతారు?

"నువ్వు వుద్యోగం మానివెయ్యకుండా వుండాల్సింది! విశేషంగా నెల తిరిగేసరికి జీతం వచ్చేది ఇప్పుడేం పోయింది! మీ బాబాయికి చెప్పి ఏదైనా స్కూల్లో చేరిపో!"

ఈసారి దమయంతి విరగబడి నవ్వింది-అతని జుత్తులోకి వేళ్ళు పోనిచ్చి "కాసేపు డాబామీద కూర్చుందాం రాకూడదూ? హాయిగా వుంటుంది. పిల్లలు ఆడుకుంటున్నారు" అని జవాబు కోసం ఎదురు చూడకుండా అతన్ని చెయ్యి పట్టి లేవదీసింది. ఎవరో కాలింగ్ బెల్ మోగించేరు.

"రండి సుందరంగారూ రండి- చాలా కాలానికొచ్చేరు" అంటోంది దమయంతి.

సుందరం ఇన్సూరెన్సు ఏజెంటు. చలపతిదీ, అతనిదీ ఒకే వూరు-ఒకే స్కూలు-ఒకే కాలేజీ- చాలా స్నేహం.

"అలా వున్నావేం?" అన్నాడు సుందరం.

"ఏం లేదోయ్! వొంట్లో బాగా లేదంతే" అన్నాడు ముభావంగా చలపతి.

కాసేపాగి-

"ఒరేయ్ సుందరం. నీ కింకో పది వేలకి పాలసీ యిస్తాను- నాలుగురోజులాగి వస్తావా?" అన్నాడు. సుందరం సంతోషంతో ఉబ్బితబ్బిబ్బులై పోతుండగా దమయంతి వచ్చింది-

"మీ ఆయన ఇంకో పదివేలకు ఇన్సూర్ చేస్తాడట మొన్నమ్మాయ్-" అన్నాడు సుందరం.

"అన్నీ వాట్టిదేలెండి- ఇప్పటికి చేసినవే కట్టలేకపోతున్నాం-" అంది.

"ఎందుకు కట్టలేం- ఖర్చు బాగా తగ్గించెయ్- చూపిందల్లా కొనకు. ఎదిగే పిల్లలకు అంత ఖరీదైన బట్టలెందుకు- సినిమాలు కట్ చేసెయ్- పిల్లలు స్కూలుకి వెడుతూంటే ఇంకా నువ్వు ఇంట్లో ఎందుకు ఉద్యోగంలో చేరిపో!"

గబగబా పాఠం చెప్పినట్టు చెప్పేసేడు చలపతి. నిజానికి దమయంతి డబ్బు దుబారా చేసే మనిషి కాదని అతనికి తెలీదూ-? సబ్బులకీ- ఫినాయిల్‌కీ, డెట్టాల్ సీసాలకీ తప్ప- దమయంతి దేనికీ ఎక్కడా ఖర్చు చెయ్యదు.

సుందరం భోజనానికి కూర్చున్నంతసేపూ ఇన్సూరెన్సు గురించి చెబుతూనే వున్నాడు చలపతి. పిల్లలకీ భార్యకీ ఏమీ మిగల్చని వాడు చచ్చిపోయినా, వాడి ఆత్మకు శాంతి వుంటుంది!

సుందరానికి నిద్ర వస్తున్నా చలపతి మాట్లాడుతూనే వున్నాడు. ఇకనుంచీ సిగరెట్లు మానేస్తానని చెబుతున్నాడు. మెల్లిగా తెల్లవారింది. ఇంకో పదిగంటల్లో ఫలితాలొస్తాయి-

నాలుగు రోజులుగా ఆఫీసుకి సెలవు పెట్టేడు- ఏం తోచలేదు- పాత ఆల్బమ్ అన్నీ బయటికి తీసేడు. స్నేహితుల పుస్తకంలో పెళ్ళి- దండలు వేసుకోవడం- సన్నగా- సన్నజాజి పువ్వులా దమయంతి- మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా తనూ దమయంతీ- తిరుపతి కొండపైన కాటేజీ దగ్గర, ఆగ్రాలో తాజ్‌మహల్ దగ్గర తనూ దమయంతీ- షటిల్ ఆడుతూ తనూ దమయంతీ-వంట చేసూ- భోజనం చేస్తూ-

అతనికి కళ్ళు చెమరుస్తున్నాయి.

నాలుగు గంటల వరకూ ఎలాగో గడి

చింది- దమయంతి మళ్ళీ అతన్ని తయారు చేసింది- రిక్షా పిలిచింది- నవ్వుతూ వీడ్కోలు యిచ్చింది- బాల చంద్రుణ్ణి యుద్ధానికి పంపిస్తున్న మాంచాల గుర్తొచ్చింది- కాంమాండర్ ఇన్ ఛీఫ్ వాకిటోనే దర్శనం యిచ్చి సాదరంగా లోపలికి తీసుకు వెళ్ళాడు. అతని కళ్ళల్లో తన మీద సానుభూతి తొణికిసలాడుతున్నట్టనిపించింది చలపతికి-

"పాపం డాక్టర్ గారికి స్వయానా అల్లుడు- ఇతగాడికి ఇంత జబ్బేమిటి! చిన్నవాడే సుమా!" అనుకుంటున్నాడు కాబోలు!

రాఘవయ్యగారు నిజంగా దమయంతి బాబాయి కనుక సరిపోయింది గానీ లేకపోతే తనే మెపోయేవాడు! ఆయన చాలా మంచివాడు- తనకే జబ్బైనా నయం చేసాడు. అల్లుడిని చూస్తూ చూస్తూ మృత్యువాత పడనిస్తాడా? పడనివ్వడు-

ఆయన నిజంగా వేలాది మందికి ప్రాణదాత - దేవుడెక్కడో లేడు- డాక్టర్లలోనే వున్నాడు - ప్రాణం పోసేది డాక్టర్లేకదా మరి!

రాఘవయ్యగారు కుర్చీలో కూర్చుని వున్నారు. ఆయన దగ్గరగా టేబిల్ మీద రిపోర్ట్స్ అన్నీ వున్నాయి. ఇప్పుడు తన కేసంతా చదివి- తీర్పియిస్తాడు-

"తనకీ జబ్బు లేకపోతే ఈసారి బోనస్‌తో తిరుపతి వెళ్ళి రావాలి- స్వామిని చూసిరావాలి -

"రావోయ్! రా" ఆప్యాయంగా పిలిచేరు డాక్టరుగారు. ఆయన కళ్ళల్లోనూ కదుల్తోంది సానుభూతి.

"ఇవ్వాళ భోజనం చేసేవా!"

తల వూపేడు.

"రాత్రి ఇంట్లో వున్నావా!"

అంటుకూ తల వూపాడు.

"నికిప్పట్లో ప్రమోషన్ లేదా ఏం? మూడేళ్ళు కాలేదూ ఈ ఊరొచ్చి?"

రోగిని మరిపించడానికి డాక్టర్లంతా ఇలాగే మాట్లాడతారు. చావు కబురు చల్లగా చెబుతారు కదా.

"ఏం తీసుకుంటావు? కాఫీ తెప్పించనా?"

తప్పకుండా ఏదో చెబుతాడు అందుకే ఈ ప్రయత్నం. కాఫీ యిచ్చిగాని చెప్పడు కాబోలు-

"వొద్దండీ-తాగే వచ్చేను-"

"తాగవోయ్ ఫరవాలేదు-"

కాఫీ తాగడం అయింది-

ఆయన కుర్చీలో నుంచి లేచాడు- ఫైనల్ జడ్జిమెంటు చెప్పడానికి- కుర్చీలో నిరారుగా కూర్చున్నాడు చలపతి- రాఘవయ్యగారు చలపతికి దగ్గరగా వచ్చి భుజం తట్టేరు. "యూ ఆర్ పర్‌ఫెక్‌లీ ఆల్ రైట్-బాయ్-డోంట్‌వర్రీ. వేళకి భోజనం చేస్తూ వుండు- సిగరెట్లు తగ్గించెయ్- మందు మానేసెయ్- దట్సాల్- ఈ ఎక్స్‌పెక్టరెంట్ తాగు. దగ్గు తగ్గిపోతుంది- సంతోషంగా వుండాలోయ్ నీకేం తక్కువ! విష్ యూ ఆల్ ది- బెస్ట్—" చలపతి కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తున్నాడు- పెద్ద పెద్ద అంగలలో గది బయటికి వచ్చేడు-జేబులు తడుముకున్నాడు. సిగరెట్ పెట్టె వుంది. వెలిగించేడు. అతనికెంతో హాయిగా వుంది. ఆతనికి నవ్వొచ్చింది. ఆస్పత్రి బయట పవర్ తగ్గిపోయిన మండుటెండ బావుంది.

ఎవరో చలపతి భుజంమీద చెయ్యి వేసేరు. అతను కృష్ణమూర్తి- చలపతి కొలీగ్. ఎలా వున్నావన్నాడు.

"నాకేం నిక్షేపంలా వున్నాను— మా ఆవిడ డాక్టరనుకుంటారు కదా! నా ప్రాణం తోడేసి- ఇదుగో ఈ మహానుభావుడి దగ్గరకి తరిమింది. నిన్నటినుంచీ ఆ పని ఈయన చేస్తున్నాడు. నన్ను శల్యపరీక్షలు చేసి చేసి నీకేం లేదోయ్ అనేసేడు- వెనక మా తాతయ్య కళ్ళుచూసి జబ్బుచెప్పేవాడు. ఇప్పుడు వీళ్ళకి పరీక్షలన్నీ చేస్తేగానీ జబ్బులు తెలీవు-" నవ్వేసేడు చలపతి. విలాసంగా పొగ వదులుతూ -

ఇద్దరూ ఇంటికి చేరేరు.

"దమయంతీ! ఇలారా!" అని గట్టిగా కేకేపెట్టేడు చలపతి.

"ఇవ్వాళ కృష్ణమూర్తి ఇక్కడ భోజనం చేసాడు- చాలా రోజులకొచ్చేడు- అందుకని - సరేగాని కొంచెం జీడిపప్పు - వేయించు - ఇప్పుడే వస్తాం-" అంటూ మళ్ళీ అంతలోనే స్నేహితుడితో సహా అదృశ్యమైపోయేడు. ★

(ఆకాశవాణి సౌజన్యంతో)

## పెళ్లిపందిరి

## పెళ్ళి గొడవ

"ఏం అమ్మాయి పెళ్ళి ఇప్పుడే చెయ్యరా? ఎంతకాలం వాయిదా వేస్తారు?" అంటూ ఇరుగమ్మలూ, పొరుగమ్మలూ, పెళ్ళిళ్ళ పేరయ్యలూ ఒకటేగొడవ. చుట్టాలు సరేసరి. అయితే ఎవరి కోరికలు వారికున్నాయి. అన్ని కలిసి రావద్దూ? అమ్మాయినడిగితే అంటుంది- ఆ సోగ్గాడైతేనే చేసుకుంటానని. వాళ్ళమ్మగారంటుంది-అందం కొరుక్కు తింటామా? కాస్త పాడీపంటా వుండి కొంచెం నగానట్రా పెట్టగల పెళ్ళికొడుకును చూడండి అని. పాపం ఆ తండ్రి అంటాడు- కాస్త చదువుకున్నాడా, దొక్కశుద్ది వుందా, నలుగుర్లో రాణిస్తాడా అని. బంధువులంతా ఊరుకుంటారా- వాడు గొప్ప వంశంవాడా, కాదా చూడండి. అంటారు. ఇంతమంది రికమండేషన్ల తరవాత పొరిగిళ్ళ వాళ్ళు మాత్రం ఎందుకూరుకుంటారు? ఏదో రకంగా పెళ్ళి జరిపించండి అయిదు రోజులపాటు పిండివంటలతో భోజనాలు పెట్టించండి, అని గట్టిగా అంటారు.

ఈ పెళ్ళయేసరికి ఈ గృహస్తునెత్తిని వెంట్రుకలు మిగుల్తాయా, నాకు రావలసింది నాకిస్తాడా అన్న సందేహంలోపడ్డ పెళ్ళిళ్ళ పేరయ్య దారిలో ఇలా పాడుకుంటూ పోయాడు.

రూపం వరయతే కన్యా మాతావిత్తం పితాశ్రుతమ్
బాంధవాః కుల మిచ్ఛంతి మిష్టాన్నమితరే జనాః॥

—సౌభరి